క్లుప్తంగా

కొత్త ఇసుక విధానంతో అవస్థలు

మునగపాక: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఇసుక విధానం కారణంగా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మునగపాకకు చెందిన మేస్త్రీలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం భవన నిర్మాణ రంగ కార్మికులంతా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాము, కాశీ మాట్లాడుతూ కొద్ది నెలలుగా ఇసుక దొరక పోవడంతో నిర్మాణ రంగంపై ఆధారపడుతున్న కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ రంగం కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బలిరెడ్డి సూరిబాబు, వెంకట అప్పారావు, మొల్లి నూకరాజు, సత్తిబాబు, నాగేష్, అప్పారావు, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి



మునగపాకలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే విజయకుమార్

మునగపాక: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పిలుపునిచ్చారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జన్మదినం సందర్భంగా సోమవారం మునగపాకలో మొక్కలు నాటారు. అనంతరం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పవన్ సేవలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు, పార్టీ నేతలు టెక్కలి పరశురామ్, దొడ్డి శ్రీనివాసరావు, వేగి కృష్ణ, ఏవీ సత్యనారాయణ, బొడ్డేడ అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

ఎస్.రాయవరం: కొరుప్రోలు సబ్‌స్టేషన్ పరిధిలో బంగారమ్మపాలెం వైపు విద్యుత్ లైను ఏర్పాటు కారణంగా మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని అనకాపల్లి ఈఈ రాజశేఖర్ తెలిపారు. 11 కేవీ పరిధిలో గుడివాడ గుర్రాజుపేట, బంగారమ్మపాలెం పరిశ్రమలు, చిన ఉప్పలం ఆక్వా చెరువులు, గుడివాడ ఫీడర్ గుడివాడ, పెద ఉప్పలం, ఎల్‌పీఆర్ పేట, కొత్తరేవు పోలవరం, రేవు పోలవరం, బంగారమ్మపాలెం, చిన ఉప్పలం, వమ్మవరం, గెడ్డపాలెం, కొరుప్రోలు వ్యవసాయ బోర్లు ఉన్న గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు పేర్కొన్నారు.

సంపద తయారీ కేంద్రాలతో అదనపు ఆదాయం



మునగపాక సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీవో శిరీషారాణి

మునగపాక: సంపద తయారీ కేంద్రాలతో పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందని డీపీవో శిరీషారాణి తెలిపారు. మండలంలోని వాడ్రాపల్లి, మునగపాక సంపద తయారీ కేంద్రాలను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ తడిపొడి చెత్త సేకరణపై దృష్టి సారించాలన్నారు. సంపద తయారీ కేంద్రాల పర్యవేక్షణాధికారి నాగలక్ష్మి, సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఈవోఆర్డీ వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు పాల్గొన్నారు .

తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండాలి



అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో

నక్కపల్లి: తుఫాన్ విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని నర్సీపట్నం ఆర్‌డీవో జయరాం సూచించారు. సోమవారం ఆయన నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాలకి చెందిన తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇంజినీరింగ్, విద్యాశాఖ అధికారులు, పంచాయతీరాజ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. తీర ప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లో ముందుగా తుఫాన్ రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. తుఫాన్ భవనాలు అందుబాటులో ఉంచాలన్నారు. శిథిల భవనాల్లో నివసించే వారిని ఖాళీ చేయించాలన్నారు.

సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!

సంప్రదించవలసిన నెంబరు

✆ 7331100207, 7997958344

చిరస్మరణీయుడు వైఎస్సార్

- వర్ధంతి సందర్భంగా వాడవాడలా మహానేతకు ఘన నివాళి
- వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు

కోటవురట్ల: దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం వాడవాడలా ఘన నివాళులర్పించారు. కోటవురట్ల ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న మహానేత విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జోగులు మాట్లాడుతూ వైఎస్సార్ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్ఎస్ సీతారామరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు సిద్ధాబత్తుల ఉమాదేవి, పార్టీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, సర్పంచులు బి.అనిల్‌కుమార్, కె.అప్పారావు, కె.వరహాలబాబు, కె.శివకుమార్, ఎస్.గోపాలకృష్ణ, ఎంపీటీసీలు పెట్ల రాంబాబు, వి.రాంబాబు, కో–ఆప్షన్ మెంబర్ ఖుదా బాషా, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు వి.వెంకటలక్ష్మి, పార్టీ నాయకులు పాల్గొన్నారు. కె.వెంకటాపురంలో మాజీ సర్పంచ్ పైల శ్రీరామ్మూర్తి, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, గొల్లు చిట్టిబాబు, బి.కె.పల్లిలో ఎంపీటీసీ పెట్ల రాంబాబు, సన్యాసినాయుడు, కొడవటిపూడిలో బి.సత్యనారాయణ, ఈశ్వరరావు, రామన్నపాలెంలో కొల్లు గోపాలకృష్ణ, ఆక్సాహేబుపేటలో అవుగడ్డి దుర్గారాజేష్, పోతల సత్తిబాబు వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

మునగపాక(అచ్యుతాపురం): అచ్యుతాపురం జంక్షన్, దుప్పుతూరు, ఎస్ఈజెడ్ కాలనీ, పూడిమడకలో మహానేత వైఎస్‌కు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దేశంశెట్టి శంకరరావు, ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, జెడ్పీటీసీ సభ్యుడు లాలం రాంబాబు, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు నర్మాల కుమార్, జిల్లా కార్యదర్శి పిన్నమరాజు వాసు, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ వడిశెల శ్రీనివాసరావు, ఇరువాడ, మడుతూరు, యర్రవరం, మోసయ్యపేట సర్పంచ్‌లు సతీష్, సంజీవ్, రాము, పైడిరాజు, ఎంపీటీసీలు జువ్వాలనాయుడు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మునగపాక: మునగపాక నందీశ్వర తులసీ ప్రాంగణంలో రాజన్న విగ్రహానికి వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసరి అప్పారావు, దొడ్డి బాలాజీ, షేక్



యలమంచిలిలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు

ఇస్మాయిల్, పరమేష్, ఇల్లా నాగేశ్వరరావు, మద్దాల వీరునాయుడు, కాండ్రేగుల నూకరాజు, ఆడారి కాశీబాబు, శరగడం జగన్నాథరావు, దిమ్మల అప్పారావు, కాండ్రేగుల వెంకటలక్ష్మి, నరాలశెట్టి సూర్యనారాయణ, దొడ్డి వరహా సత్యనారాయణ, మొల్లేటి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు. వాడ్రాపల్లిలో సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పెతకంశెట్టి రామజోగినాయుడు, బొడ్డేడ సత్యనారాయణ, భాస్కరరావు పాల్గొన్నారు.

మునగపాక: తోటాడలోని ఓం కార భవనం వద్ద కాకరాపల్లి వైఎస్సార్‌సీపీ నేత నాగిరెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పాటిపల్లి ఎంపీటీసీ ఇల్లా శిరీషా నాగేశ్వరరావు ప్రారంభించి, పేదలకు అన్నవడ్డన చేశారు.

నక్కపల్లి: మండల కేంద్రం నక్కపల్లిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 1000 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, సర్పంచ్‌లు రత్నకుమారి, సాదిరెడ్డి శ్రీను, తళ్ల భార్గవ్, కొండలరావు, పి.వెంకటేష్, కె.రాజబాబు, సురేష్‌వర్మ, వెదుళ్ల రమణ, మునలయ్య, ఎంపీటీసీలు గంటా తిరుపతిరావు, కొల్నాటి బుజ్జి, గొర్ల గోవిందు, పక్కుర్తి రమణ, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పాపారావు, పార్టీ అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు సూరాకాసుల గోవిందు, కొప్పిశెట్టి హరిబాబు, బీసీ విభాగం నాయకులు ఎల్లేటి సత్తిబాబు పాల్గొన్నారు.

- ఉపమాకలో పార్టీ మండల అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నాగ అప్పలరాజు, వియ్యపు శ్రీను, జి.నర్సింహమూర్తి, ఎంపీటీసీలు లొడగల చంద్రరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ తాతబాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



నక్కపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జెడ్పీటీసీ, ఎంపీపీలు



కోటవురట్లలో మహానేతకు నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జోగులు, పార్టీ నాయకులు



వాడ్రాపల్లిలో పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న సర్పంచ్ నూకరాజు

పేదలకు చీరలు పంపిణీ

యలమంచిలి: యలమంచిలి పట్టణం రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న వైఎస్సార్ కాంస్య విగ్రహానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి యలమంచిలి మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో పేద మహిళలకు చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్రెపు గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ బొద్దపు యర్రయ్యదొర, యలమంచిలి వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యలమంచిలి: సోమలింగపాలెం గ్రామ వైఎస్సార్ సీపీ కార్యకర్తల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మండల ఉపాధ్యక్షుడు పిల్లా గోవింద అయ్యలనాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌ఐసీ శ్రీను, మాజీ సర్పంచ్ పి.రామారావు, వై.పరుసనాయుడు, కె.నాయుడు, పి.వెంకట పాల్గొన్నారు.

రాంబిల్లి మండలంలో..

రాంబిల్లి (యలమంచిలి): రాంబిల్లి మండలం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ కాంస్య విగ్రహానికి ఎంపీపీ గొట్టిముక్కల శిరీష భర్త, వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీనుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు ధూళి నాగరాజు పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పిన్నమరాజు కిశోర్‌రాజు, రాంబిల్లి మండల యూత్ అధ్యక్షుడు ధూళి వెంకి, హరిపురం గ్రామ నాయకులు ధూళి అప్పారావు, ధూళి సూర్యచంద్ర, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



పాయకరావుపేటలో డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంబాల జోగులు



మునగపాకలో మహానేత రాజన్న విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి అంజలి ఘటిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్



తోటాడలో పేదలకు అన్నదానం చేస్తున్న ఎంపీటీసీ సభ్యుడు నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నేత నాగిరెడ్డి

పేదల పెన్నిధి వైఎస్సార్

పాయకరావుపేట: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల పెన్నిధి అని, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోగులు మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కూడా తండ్రికి మించిన పాలనగా బడుగు, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. కొన్ని దుష్టశక్తులు మంచి పాలన చూసి ఓర్వలేక కలిసి కుయుక్తులు పన్ని ఓడించారన్నారు. మళ్లీ వైఎస్సార్ సీపీకి పూర్వ వైభవం వచ్చేలా, జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేలా అందరం కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి తిరుమలేశ్వరరావు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి బాబీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



ఎస్.రాయవరంలో అల్పాహారం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, బొలిశెట్టి గోవిందరావు



అచ్యుతాపురం జంక్షన్‌లో మహానేత రాజన్న విగ్రహం వద్ద అంజలి ఘటిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శంకరరావు, పార్టీ నేతలు

- సత్యవరం గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళిలర్పించారు. రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, వెంకటనగరం, మంగవరం గ్రామాల్లో సర్పంచ్ వంగలపూడి సరస్వతీ రామారావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దేవవరపు రాజేష్‌ఖన్నా, పాల్తేరులో మాజీ మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దేవవరపు వెంకటేశ్వరరావు, రాజగోపాలపురంలో నాయకుడు గుజ్జు గోవిందరెడ్డి, సత్యవరంలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లు సకిలేటి రాము, తమ్మిర్సి గంగారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: మండల కేంద్రం ఎస్.రాయవరంలో మహానేత విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే సర్వసిద్ధి, వమ్మవరం, పెట్టుగోళ్లపల్లి, పేటసూదిపురం, ఉప్పరాపల్లి, అడ్డురోడ్డు, పి.ధర్మవరం తదితర గ్రామాల్లో మహానేత విగ్రహాలకు అంజలి ఘటించారు. అనంతరం ఎస్.రాయవరంలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పలరాజు, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొణతాల శ్రీనివాసరావు, ఎస్.రాయవరం పీఏసీఎస్ చైర్‌పర్సన్ అల్లాడ నాగరాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాంబిల్లి(యలమంచిలి): కట్టుబోలు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు దశమంతరావు వెంకట సన్నయ్య ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పి.జగన్నాథరావు, వై.మహాలక్ష్మి నాయుడు, చంద్రరావు పాల్గొన్నారు.

వరి సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి



వాడ్రాపల్లిలో ముంపునకు గురైన పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు



నామవరంలో వరి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త భవాని

నక్కపల్లి: వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలని అనకాపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం యలమంచిలి బీసీటీ శాస్త్రవేత్తలు సూచించారు. సోమవారం దేవవరం, చిన్న రామభద్రపురం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పొలాల్లోకి వెళ్లి నారుమడులు చూశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు భవానీ(బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం), సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైలజ కుర్రా, శాస్త్రవేత్త వి.ప్రసాదరావు మాట్లాడుతూ నీట మునిగిన వరి పంటను పరిశీలించి, నీరు బయటకు పోయేలా ఏర్పాటు చేయాలన్నారు.

ఎస్.రాయవరం: వ్యవసాయాధికారులతో కలిసి ఎస్.రాయవరంలో పలు పంట పొలాలను తహసీల్దార్ విజయ్‌కుమార్ పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. మండల వ్యవసాయాధికారి సౌజన్య, ఇరిగేషన్ ఏఈ భాను, ఆర్‌బీకే సహాయం సంచాలకులు పాల్గొన్నారు.

మునగపాక: వాడ్రాపల్లిలో ముంపునకు గురైన పొలాలను సోమవారం వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు పరిశీలించారు. జిల్లా వ్యవసాయాధికారి మోహనరావు, వ్యవసాయ సహాయ సంచాలకుడు డాక్టర్ రామారావు రైతులకు సలహాలు, సూచనలు చేశారు. ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ మల్లికార్జునరావు, శాస్త్రవేత్త శ్యామలరావు, సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, ఏఈవో లక్ష్మి, వీహెచ్ఏ తులసీ, రైతులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: మండలంలోని నామవరం, గుంటపల్లి గ్రామాల్లో వరి పంటను ఆర్‌వీఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ భవాని పరిశీలించారు. పొలంలో వర్షపు నీరు ఎక్కువగా ఉంటే తొలగించాలని ఆమె రైతులకు సూచించారు.

యలమంచిలి రూరల్: మండలంలోని సోమలింగపాలెం, కట్టుపాలెం, జేవీ పాలెం, వేమగిరి, సైతారుపేట గ్రామాల్లో యలమంచిలి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎంబీజీఎస్ కుమారి, అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం భూసార ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సీహెచ్.ఎస్.రామలక్ష్మి, బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్, యలమంచిలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి.ప్రభాకర్‌రావు, ఏవో పి.మోహన్‌రావు పర్యటించారు. వరి పొలాలను పరిశీలించారు. వర్షాల నేపథ్యంలో పలు సూచనలు చేశారు.

బ్రిడ్జి పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోండి

మునగపాక: నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే మునగపాకలోని బ్రిటిష్ కాలం నాటి బ్రిడ్జి ప్రమాదకరంగా ఉందని, అయినా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తుందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ ఆరోపించారు. మునగపాక కృష్ణంరాజు కాలువపై 150 సంవత్సరాల క్రితం నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రమాదాలు జరగక ముందే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. బ్రిడ్జి పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ తరపున కలెక్టర్ విజయకృష్ణన్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, పార్టీ నాయకులు దిమ్మల అప్పారావు, పెంటకోట సత్యనారాయణ, కాండ్రేగుల నూకరాజు, నరాలశెట్టి సూర్యనారాయణ, ఆడారి కాశీబాబు పాల్గొన్నారు.



బ్రిటిష్ కాలం నాటి బ్రిడ్జిని పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

ఓపీఎస్ కోసం ఏపీటీఎఫ్ నిరసన

యలమంచిలి రూరల్: ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం యలమంచిలి, రాంబిల్లి మండలాల శాఖల ఆధ్వర్యంలో ఓపీఎస్ కోసం యలమంచిలి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సీపీఎస్, జీపీఎస్, యూపీఎస్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. యలమంచిలి మండల ప్రధాన కార్యదర్శి మల్లిపాటి సత్యనారాయణ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి, ఓపీఎస్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం యలమంచిలి తహసీల్దార్ రాణీ అమ్మాజీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కె.శ్రీనివాసరావు, కె.వీరభద్రరావు, కె.అప్పాజీ, వై.సత్యారావు, తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే మహిళలకు భరోసా



టీడీపీ నాయకుల చేతిలో దాడికి గురైన మహిళలకు చెక్కులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే జోగులు

కోటవురట్ల: కూటమి ప్రభుత్వంలో ప్రజలకు భద్రత లేకుండా పోయిందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు అన్నారు. రెండు నెలల క్రితం కైలాసపట్నానికి చెందిన మాడెం వరలక్ష్మి, మాడెం లక్ష్మి అనే తోటికోడళ్లపై టీడీపీ నాయకులు దాడి చేసి తీవ్రంగా అవమానించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా ఖండించి, బాధిత మహిళలకు పార్టీ తరఫున ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఈ మేరకు పార్టీ అందించిన చెక్కులను సోమవారం వారికి జోగులు అందజేశారు. ఈ సందర్భంగా జోగులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ధైర్యంగా జీవించారన్నారు. వసతి గృహాలను గాలికొదిలేయడంతో వందలాది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, కైలాసపట్నంలో అనుమతి లేని ఆశ్రమం నిర్వహణతో ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్ఎస్ సీతారామరాజు, జెడ్పీటీసీ సిద్ధాబత్తుల ఉమాదేవి, పార్టీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం అందించాలి



కేజీబీవీ విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్ విజయ్‌కుమార్

ఎస్.రాయవరం: వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహారం పరిశుభ్రంగా, నాణ్యతతో ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ విజయ్‌కుమార్ సూచించారు. తిమ్మాపురం కేజీబీవీని సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏ చిన్న అనారోగ్యం వచ్చినా వెంటనే మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు గోపి, నూకరాజు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో బహిర్గతమైన విభేదాలు

మునగపాక: మంగళవరపుపేట వేదికగా టీడీపీలో విభేదాలు బహిర్గతమయ్యాయి. కొంత మంది పార్టీ మండల నాయకులు కావాలని తమ నాయకురాలు జానకిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ మంగళవరపుపేటకు చెందిన సాధికార మిత్ర, పార్టీ కార్యకర్తలు సోమవారం రాత్రి పార్టీ జెండాలు పట్టుకుని నిరసనకు దిగారు. మునగపాక మాజీ ఉప సర్పంచ్ ఆడారి జానకి ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి పని చేయలేదని ఆరోపణలు చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ నాయకురాలు జానకికి న్యాయం చేయకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ విషయాన్ని పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

యలమంచిలి రూరల్: పట్టణంలోని తులసీనగర్‌కు చెందిన అలిగోలు రవిశంకర్(38) అప్పుల బాధ తాళలేక పురుగు మందు తాగి సోమవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటిలో పురుగు మందు తాగిన రవిశంకర్‌ను కుటుంబ సభ్యులు గుర్తించి యలమంచిలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

గురుకులంలో తనిఖీలు

నక్కపల్లి: స్థానిక గురుకుల పాఠశాలలో సోమవారం తహసీల్దార్ అంబేడ్కర్ తనిఖీలు చేశారు. భోజనం తయారు చేసే కిచెన్ షెడ్ పరిసరాలను పరిశీలించారు. ఇటీవల గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన నేపథ్యంలో తనిఖీలు చేస్తున్నట్టు తహసీల్దార్ తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE

■ పెందుర్తి ప్రశాంతినగర్‌లో 27 లక్షలకే 2 BHK ఫ్లాట్ అమ్మకం. మెయిన్ రోడ్డుకు దగ్గరలో, కార్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యం ఉంది. ఫోన్ : 83090 77292 [V- 12552]

Services

■ ఫింగో ఎంటర్‌ప్రైజెస్ అన్ని రకాల వ్యాపార ప్రాజెక్టులను అందిస్తుంది వ్యక్తిగత, వ్యవసాయ, విద్య DMA స్వాగతం, జీతం+కమీషన్, ✆ 9266809540. [T-278]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 12484]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Wanted

■ బైక్ రైడర్స్‌తో సంపాదన పక్కా..! రూ. 2000/- day. మన విశాఖ మరియు పరిసర ప్రాంతాలలో, బెనిఫిట్స్: P/F జాబ్, 0% కమీషన్, 25% కొత్త రేట్ కార్డు, డైలీ/వీక్లీ ఇన్సెంటివ్స్, 5 లక్షల వరకు ఇన్సూరెన్స్. ఫోన్ 78962 67109 / 040-48937612. [V- 12507]

■ Wanted Male and Female work for MNC Company Qul: 10th to degree Sal: 15k to 25k Cont: 9030612463 (work from home facility is available) [G-9020]

■ విజయవాడలో ప్రముఖ హోమ్ హెల్త్‌కేర్ ఆఫీస్‌కి పేషెంట్ ఇంటి దగ్గర వుండి చూసుకొనుటకు నర్సులు M/F, కాంపౌండర్లు,OTస్టాఫ్, RMPలు కావలెను. జీ:18K-25K,వ+భో.✆ 98850 25559, 99121 15559 [B-209]

■ ఆయా కావలెను : స్కూలు నందు ఆయాగా పనిచేయుటకు 45 సం|| లోపు గల ఆడమనిషి కావలెను. N.T.School, 80 ఫీట్ రోడ్, అక్కయ్యపాలెం, విశాఖ-16. సెల్ : 99590 94720 [V- 2684]

■ బ్యాంకు అనుబంధ సంస్థకు రిటైర్డ్ VRS, స్టేట్ & సెంట్రల్ ఎంప్లాయిస్, గృహిణులు, టీచర్స్, రియల్ ఎస్టేట్ వారు కావలెను. వ : 40to 68, Q: 10th+, జీ:12-15వేలు ✆ 63041 81391 [B-190827]

■ ప్రముఖ ఎయిర్‌పోర్ట్‌లో పనిచేయటానికి కార్గో సూపర్‌వైజర్, కంప్యూటర్ ఆపరేటర్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్, క్యాబ్ డ్రైవర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 28000 నుంచి 34000 రూము + భోజనం ఫ్రీ. Ph: 9133671684 [HA-579]

■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు వంట/ఇంటి పని కి వర్కర్స్/నర్సులుకావలెను.ఫ్రీ వసతి+భోజనం .జీతం 20K.ఫోన్. 8977639662, 8977639663 [HA-1379]

సాక్షి క్లాసిఫైడ్స్ | లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం